# క్రిటిసైజు

కథ :

పి. రామారావు

క్రిటిసైజు అన్నది ఒకవిధమైన Jerm. ఇది కొంతమంది శరీరములలో వ్యాపిస్తుంది. అక్కడనుంచి వాడివ్యవహారము మారిపోతుంది. సత్యహరిశ్చంద్రుడైనా అసత్యమంటాడు. ఈ రకానికి చెందినవాడే మామూర్తి ఒకడు.

అసలు మామూర్తి స్వతహా ఉషారైనవాడే. చిన్నప్పటినుంచి ఆర్టికల్సు జోరుగా పత్రికలకు పంపించేవాడు. దానికితోడు జ్యోతిషములోకూడా మంచి చోరవున్నాది కాని ప్రపంచానికి వచ్చిన టాజ్ మహాల్ కైనా ఏదోఒక నిర్ధారణలేని లోపం ఉందనేవాడు.

ఎవరైనా నలుగురు కూర్చుని ఒకవ్యక్తినిగూర్చి కొనియాడుతూవుంటే కర్ణుంజాలకవిన్నాడా, అతడు చెడ్డ Miser అనో లేక అతని వ్యసనాలు మంచివి కావనో అన్నీ బాగుంటే అతనికి పెర్సనాలిటీ చాలదనో ఏదోఒక Ramark Pass చేసేవాడుకాని ఏకీభవించేవాడుకాడు.

ఇలాగే యింట్లోకూడా స్వయం భార్య అయినా "ఏమండీ! యివాళ కూర ఎలాగుందండీ" అని ఉత్సాహంగా అడిగితే "యింకాంచెము వేగాలి" అనేవాడుకాని Admit చేసేవాడుకాడు.

ఆనాడు సాయంత్రము ఏటి ఒడ్డున అందరు కూర్చున్నాము. మామూర్తికూడా అప్పుడేవచ్చేడు. ఇంతట్లో నా Classmate వేణు జేబులోంచి కాగితం తీసి "మూర్తి! యీఆర్టికల్ విను మొన్న దివాలీ సంచికలో పడ్డాది. దీనికి 5 రూ॥ Present కూడా చేసేరు" అంటూ చదవడం ప్రారంభించేడు. అందరం మామూర్తి ఎలా Certify చేస్తాడోఅని ఆశ్చర్యంతో వింటున్నాము.

కథ పూర్తిఅయింది.

ఎలావుందని చిరునవ్వుతో ప్రశ్నించేడువేణు. దాంతో ఉద్రేకంతోమూర్తి "యిది ఎక్కడో విన్నట్టు జ్ఞాపకం అయినా, 'చెప్పేవాడికిసిగ్గులేక పోతే, వినేవాడికైనా వివేకముద్దా'అన్నట్లుఎవడో Crack వ్రాసిపంపిస్తే దాన్ని Publish చేసి ఉల్టా బహుమానంకూడానా! Brute కి కథ Compose చెయ్యడం తెలీదు. ఏదీ యిలా యియ్యావోయి దీనిమీద Criticism వ్రాస్తాను" అని వేణుచేతులో కాగితంలాక్కొని చూసేడు.

తెల్లపోయి ముఖం దించేసుకున్నాడు.

"కారణంఏం! చెప్మా"అని అందరం ఆతృతగా చూసేము "ఆశ్చర్యం" అది పాపం అయిదు సంవత్సరాలక్రిందట మూర్తి పంపించిన Article కాని Heading మాత్రం మార్చి వేణు చదివేడు.

మామూర్తికి యీ Crticising Nature అతని అహంభావమో, లక్షణమో తెలీదు"


అందం! అందం! అందం! ఎలాగొస్తుంది?

కేశరిన్ వాడితే అందం! ఆనందం!!

✱

నగలుపెట్టుకుంటే అందంరాదు. మంచిచీరలు కడితే అందంరాదు. మరెలాగొస్తుంది అందం? భగవంతుడిచ్చిన కురులే అందాన్నిస్తాయి. ఆనందాన్నిస్తాయి.

అంతేకాని తలవెంట్రుకలు చిన్నవిఅయివుండి సవరంపెట్టి జడవేస్తే అందంరాదు. కేశములు అభివృద్ధిఅవడానికీ మార్గంచూడాలి. అందంతో మురియాలి!

అందుకే కేశములకు కలుగు యెటువంటి లోపమైనా పోగొట్టే "కేశరిన్" టానిక్ ఫేరాయిలు వాడాలి. అమూల్యమైన అందం తెచ్చుకొని ఆనందించాలి. సీసావెల 0-12-0 అణాలు. అన్ని షాపులలో దొరకును.

వివరములకు :

విక్టోరియా డిపో,

నార్తుమాడాస్ట్రీట్, మైలాపూరు, మద్రాసు.